
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 27 | శుక్రవారం 30 జనవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# పేదల అభ్యున్నతికే పీ4

- పదేళ్లలో అమరావతి, గుంటూరు, విజయవాడ కలిసిపోతాయి: సీఎం చంద్రబాబు
- గుంటూరు జీజీహెచ్‌లో మాతాశిశు కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ కోసం 'సంజీవని' ప్రాజెక్టుకు శ్రీకారం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్ర బాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన 'కానూరి-జింఖానా' మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యా ర్థులు ఏకంగా రూ.100 కోట్లు విరాళంగా సమకూర్చగా, ప్రభుత్వం పరికరాలు, ఫర్నిచర్ కోసం మరో రూ.27 కోట్లు వెచ్చించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకు కేటాయించినప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. సమాజంలో -

మిగతా3లో



## క్రీడల అభివృద్ధికి మీ మద్దతు కావాలి

**ఖేలో ఇండియా, శాయ్ మద్దతు కోరిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

**మహిళా క్రీడల ప్రోత్సాహానికి అస్మిత పథకం ఎస్ఏఐతో చర్చలు**

**(అంకుశం, ఢిల్లీ, జనవరి 30):**



రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి సహకారం అందించాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఖేలో ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మయాంక్ శ్రీవాస్తవని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. శుక్రవారం ఢిల్లీలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై విస్తతంగా చర్చించారు. మహిళా క్రీడాకారుల ప్రోత్సాహం కోసం 'అస్మిత' పథకం కింద ప్రతి జిల్లాలో మహిళల అథ్లెటిక్స్ నిర్వహణ, ఎస్ఏఐ నిధులతో జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడ పోటీలు, ప్రతి ఆదివారం 'సండే ఆన్ సైకిల్' ఫిట్‌నెస్ కార్యక్రమాలు, కోచ్‌ల సంఖ్య పెంపు, క్రీడా బడ్జెట్ పెంపు వంటి ప్రతిపాదనలను మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎస్ఏఐ నుంచి మరింత ప్రత్యేక దష్టి, సహకారం అందించాలని మంత్రి కోరగా, ఈ ప్రతిపాదనలకు మయాంక్ శ్రీవాస్తవని సానుకూల స్పందించారు. రాష్ట్రం క్రీడల అభివద్ధికి తగినంత సహాయసహకారాలు అందిస్తామని రాష్ట్రంలో పర్యటిస్తామని మంత్రికి తెలిపారు.

## ఏపీ జెన్కోలో 27 మందికి కారుణ్య నియామక పత్రాలు

**గత ప్రభుత్వం అర్హులకు ఇంజనీర్ స్థాయి ఉద్యోగాలు ఇవ్వలేదు**

**కూటమి వచ్చాక విద్యుత్ శాఖలో 500కు పైగా కారుణ్య నియామకాలు**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**(అంకుశం, అమరావతి, జనవరి 30):**

కారుణ్య నియామకాలతో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించి జరిగిన వివిధ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు సచివాలయంలోని మంత్రి గొట్టిపాటి రవి కార్యాలయంలో కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. మొత్తం 27 మంది లబ్దిదారులు మంత్రి గొట్టిపాటి, సీఎస్ విజయానంద్ చేతుల మీదుగా శుక్రవారం నాడు కారుణ్య నియామక పత్రాలను - మిగతా2లో



## పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే

# కఠిన చర్యలు

- నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు
- గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను పూర్తిగా నాశనం చేసిందని విమర్శలు
- వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణ
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని స్పష్టీకరణ



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

"నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు గానీ, సిఫార్సులు గానీ ఉండవు. కష్టపడి పనిచేసే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు... ప్రతి అధికారి నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. పనిలో అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని ఏ మాత్రం సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులు ఇంకా పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ పాలసీల అమలులో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది - మిగతా3లో

## విశ్వమానవత్వమే సాయితత్వం!

### జస్టిస్ బి. చంద్రకుమార్..

**అంకుశం న్యూస్అనంతపురము, జనవరి 30:**



కుల మతాలకతీతమైన విశ్వ మానవత్వమే సాయితత్వమని హైకోర్టు విశ్రాంతన్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ పేర్కొన్నారు. మీనాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖకవి, కళారత్న డా. బిక్కి కృష్ణ అధ్యక్షతన మీనాక్షి వికాసకేంద్రంలో జరిగిన జస్టిస్ బి. చంద్రకుమార్ రెండు సాయిపుస్తకాల ఆవిష్కరణసభ జరిగింది. మీనాక్షి ఫౌండేషన్ అధ్యక్షులు రవికాంత్ రమణ సాయిబాబా ఎవరు? సాయి కరుణే నారక్షణ అన్న పుస్తకాలను ఆవిష్కరించారు. జస్టిస్ బి. చంద్రకుమార్ ఎంతో పరిశోధన చేసి సాయితత్వంపై పుస్తకాలు రాశారని కొనియాడారు. తన విలువలతో, తీర్పులతో న్యాయవ్యవస్థకే వన్నె తెచ్చిన జస్టిస్ బి. చంద్రకుమార్ శిర్డిసాయి జన్మరహస్యాలపై పరిశోధనలు చేసి సాధికారికమైన రచనలు చేశారని ఐ.ఆర్.ఎస్. అధికారి, ప్రముఖ కవి డా. జెల్ది విద్యాధర్ తెలిపారు. సాయిబాబాను విమర్శించేవారికి జస్టిస్ చంద్రకుమార్ గారి రచనలే సమాధానం చెబుతాయని సీనియర్ జర్నలిస్టు మచ్చారామలింగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శంకరం ఫౌండేషన్ అధ్యక్షులు యలవర్తి ధనలక్ష్మి, కవులు ఏలూరి యంగన్న,జాబిలి చాంద్ బాషా, డా. మురళి, డా. దేవన్న, టి.వి. రెడ్డి, కె. కృష్ణవేణి, ఆశ్రయ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ బి.చంద్రకుమార్ ను రవికాంత్ రమణ ఘనంగా సన్మానించారు.

## హిందువుల ప్రాణాలు తీసేందుకే లడ్డూల్లో విష రసాయనాలు



- వైసీపీ మహాపాపం చేసింది
- హిందువుల ప్రాణాలతో చెలగాటమాడేందుకే ఈ కుట్ర

# పేదల అభ్యున్నతికే పీ4

-మొదటిపేజీ తరువాయి

ఇంకా మంచితనం మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా దశాబ్దాల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మరచిపోతారు. కానీ మీరు చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేయడం అభినందనీయం. భవన నిర్మాణంతో పాటు, భవిష్యత్తులో దాని నిర్వహణకు ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం మీ ముందుచూపునకు నిదర్శనం" అని ప్రశంసించారు.

రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను తగ్గించే లక్ష్యంతోనే తాను 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై గెలుపు) కార్యక్రమాన్ని తీసుకొచ్చానని ముఖ్యమంత్రి వివరించారు. "కేంద్ర ప్రభుత్వం రహదారులు, విమానాశ్రయాల వంటి మౌలిక సదుపాయాల కోసం పీ4 మోడల్‌ను ప్రోత్సహిస్తోంది. కానీ నేను పేదల అభ్యున్నతి కోసం పీ4ను అమలు చేస్తున్నాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలు తగ్గుతాయి. చదువు అనేది ఒక గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులు ఆర్థిక సాయంతోనే ఉన్నత స్థాయికి చేరారు. పీ4 కార్యక్రమం ద్వారా ఇప్పటికే 10.42 లక్షల మందిని లక్షా 2 వేల మంది దాతలు దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేదలకు అండగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.



**అమరావతిపై దార్శనికత.. అభివృద్ధిపై ధీమా**

రానున్న పదేళ్లలో గుంటూరు, అమరావతి ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు రానుంది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలన్నది నా లక్ష్యం. ఒకప్పుడు సైబరాబాద్ నిర్మించాం, ఇప్పుడు అమరావతిలో 'క్వాంటమ్ వ్యాలీ'కి శ్రీకారం చుడుతున్నాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో ముందుకు వెళుతున్నాం" అని అన్నారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని, నేడు దేశం విద్యుత్ రంగంలో అగ్రగామిగా నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.

**ఆరోగ్య సేవల్లో 'సంజీవని' విప్లవం**

టెక్నాలజీని ఉపయోగించి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో 'సంజీవని' ప్రాజెక్టును ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. "ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజలందరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తాం. ఇప్పటికే కుప్పంలో పైలట్ ప్రాజెక్టు పూర్తయింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి దేశానికే ఆదర్శంగా నిలుస్తాం. 2026 నాటికి 72 లక్షల మంది రోగుల డేటాను సేకరించి, రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తాం. త్వరలో ఎయిర్ అంబులెన్సులు, 2026 నాటికి డ్రోన్ అంబులెన్సులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని వివరించారు.

**దాతృత్వానికి నిలువుటద్దం**

గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల దాతృత్వాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. 2.69 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 5 అంతస్తులుగా నిర్మించిన ఈ కేంద్రంలో మొత్తం 600 పడకలు ఉన్నాయి. కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకు విరాళాలు సేకరించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. డాక్టర్ గవిని ఉమాదేవి (రూ.22 కోట్లు), నళిని-వెంకట్ తేళ్ల (రూ.8 కోట్లు) సహా పలువురు దాతలు భారీగా విరాళాలు అందించారు. నాట్కో ఫార్మా కూడా వివిధ అవసరాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి సందర్భంగా లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం, కళ్యాణోత్సవ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే దంపతులు





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 30:** భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పెదపూడి మండలం పుట్టకొండ గ్రామంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి రథోత్సవం, కళ్యాణోత్సవ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి ఆదిలక్ష్మిపాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దంపతులు పుట్టకొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీలో వినాయకుని దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు, వైయస్ఆర్‌సీపీ పార్టీ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు.

తమ అభిమాన నాయకుడిని చూసిన గ్రామస్తులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులతో పాటు రాజమహేంద్రవరం సిటీ, గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకులు అద్దంకి ముక్తేశ్వరరావు, పుట్టకొండ గ్రామ ఉపసర్పంచ్ మిరియాల శ్రీను, వేంద్ర గ్రామ సర్పంచ్; మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు కోసూరి వాసు, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం కార్యదర్శి తడాల మణికంఠ, ద్వారంపూడి వీర్రాఘవ రెడ్డి శ్రీమతి భువనేశ్వరి దంపతులు, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు సాంబత్తుల చంటి, ఊలపల్లి పద్మ, గ్రామ కన్వీనర్ మేడిశెట్టి సత్తిబాబు, మామిడాడ గ్రామ పార్టీ కన్వీనర్ తాతారెడ్డి, కడిమి శ్రీనివాస్, అనసూరి దుర్గాప్రసాద్, మట్టా సత్యనారాయణ, మట్టా వీరబాబు, మిరియాల బ్రహ్మసాయి,



తోటకూర అచ్చియ్య, కేతా రాంబాబు, కేతా భద్రం, బత్తుల వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి ఉన్నట్లు సిట్ ఛార్జిషీట్‌లో స్పష్టం

- నెయ్యి టెండర్లలో నిబంధనల ఉల్లంఘనలు
- 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి కొనుగోలు
- కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలను తయారు చేసి అపచారం
- హిందూ సమాజానికి వారు క్షమాపణ చెప్పాలి
- టిటిడి చైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు

**అంకుశం న్యూస్ తిరుమల జనవరి 30:** శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిపై క్లీన్ చిట్ అంటూ భక్తులను మోసం చేస్తున్నారని, టిటిడి పవిత్రతను భ్రష్టు పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు చెప్పారు. తిరుపతి శ్రీ పద్మావతి విశ్రాంతి భవనంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, నెయ్యి కల్తీ జరగలేదని చెప్పడం వాస్తవం కాదని, సిట్ ఛార్జిషీట్‌లోనే కల్తీ స్పష్టంగా నమోదు అయిందని ఆయన పేర్కొన్నారు. నెయ్యి కొనుగోలు టెండర్ల ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘన జరిగాయని, కొందరికి లాభం చేకూర్చే విధంగా నిబంధనలను మార్చారని తెలిపారు. సరైన సామర్థ్యం లేని సంస్థలకు నెయ్యి టెండర్లు అప్పగించారని తెలిపారు. సుమారు రూ. 250 కోట్ల



రూపాయలతో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి కొనుగోలు జరిగిందన్నారు. ఈ నెయ్యిని పరీక్షించిన చీఐఐదీ జంతు కొవ్వు ఉందని నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. ఒక్క ఆవు కూడా లేకుండా, చుక్క నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి తయారు చేశామని చెప్పడం అబద్ధమని, నెయ్యి తయారీలో వాడిన కొన్ని రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్ల లడ్డూలు తయారు చేయడం ద్వారా తిరుమల క్షేత్ర పవిత్రతకు తీవ్రమైన భంగం కలిగించారని పేర్కొన్నారు. కమిషన్ల కోసమే కొన్ని డైరీలను ఎంపిక చేశారని అన్నారు. హైందవ సమాజాన్ని నాశనం చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. గత 5 సంవత్సరాలలో హిందూ దేవుళ్ళను, హిందూ సమాజాన్ని హేళన చేశారని, వారంతా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని అన్నారు.క్లీన్ చిట్ వచ్చిందని ప్రచారం చేయడం వాస్తవాలకు విరుద్ధమని ఆయన తెలిపారు. నెయ్యి నాణ్యతపై తుది నిజాలు వెలుగులోకి రావాలంటే మైక్రో డీఎన్ఏ టెస్ట్ తప్పనిసరిగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కొంతమంది ఖాతాల్లోకి వెళ్లిన కోట్ల రూపాయల లావాదేవీలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని సిట్‌ను కోరారు. బ్యాంక్ ఖాతాలలో కోట్ల రూపాయలు జమ కావడం వాస్తవమా కాదా, బినామీల వెనుక అసలు పెద్దలు ఎవరో నిగ్గుతేల్చాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని, టిటిడి పవిత్రతను కాపాడేందుకు ఎలాంటి రాజీ ఉండదని టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, శ్రీమతి పనబాక లక్ష్మీ, నరేష్‌కుమార్, డాలర్ దివాకర్ రెడ్డి, దర్శన్ పాల్గొన్నారు.

## ఏపీ జెన్కోలో 27 మందికి కారుణ్య నియామక పత్రాలు



-మొదటిపేజీ తరువాయి

అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు విద్యుత్ శాఖలో సుమారు 500 మందికి పైగా అర్హులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించినట్లు పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యతో పాటు అన్ని అర్హతలున్న వారికి కూడా జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగాలను మాత్రమే ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. కూటమి ఏర్పడిన తరువాత చేపట్టిన కారుణ్య నియామకాల్లో విద్యార్హతలను బట్టి జూనియర్ ఇంజనీర్ పోస్టులను కూడా భర్తీ చేసి వారి సేవలను వినియోగించుకుంటున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అభ్యర్థుల ఏజ్ రిలాక్షేషన్ విషయంలోనూ సానుకూలంగా స్పందించి కారుణ్య నియామకాలకు పచ్చజెండా ఊపారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. తద్వారా బాధిత కుటుంబాలకు చెందిన ఓవర్ ఏజ్, అండర్ ఏజ్ వారికి ప్రత్యేక అనుమతులతో ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. భవిష్యత్తులోనూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుని, ప్రతి మూడు నెలలకు ఒకసారి కారుణ్య నియామకాలు చేపడుతుందని చెప్పారు. దీనితో బాధితుల కుటుంబాలకు త్వరితగతిన ఊరట లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత విద్యుత్ శాఖ ఇన్ సర్వీస్ ఉద్యోగులతో పాటు, కొత్తగా విధుల్లో చేరిన వారికి అవసరమైన శిక్షణను విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులందరూ విధుల్లో రెట్టింపు ఉత్సాహంగా పని చేసి విద్యుత్ సంస్థలకు మంచి పేరు తీసుకు రావాలని మంత్రి సూచించారు. విద్యుత్ ఉద్యోగుల భద్రత, యోగక్షేమాలను ప్రభుత్వం చూసుకుంటుందని సీఎస్ విజయానంద్ స్పష్టం చేశారు. విధి నిర్వహణ సమయంలో ఉద్యోగులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు సాంకేతికతకు అనుగుణంగా స్కిల్స్ ను పెంచుకుంటూ ఉంటే పదోన్నతులు త్వరగా వస్తాయని సీఎస్ స్పష్టం చేశారు. ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ఉద్యోగుల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమం ఎమ్మెల్యేలు అశోక్ రెడ్డి, నారాయణ రెడ్డి, ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డితో పాటు జెన్కో డైరెక్టర్లు, విద్యుత్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

లేదని తేల్చి చెప్పారు. ప్రజల సంతోషం, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు చిత్తశుద్ధితో, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పవన్ కల్యాణ్ కోరారు. శుక్రవారం నాడు విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం, పల్లెపండగ 1.0, 2.0, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల పురోగతిపై ఆరా తీశారు. లక్ష్యాలను ఎందుకు పూర్తి చేయలేకపోయారనే దానిపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో ఉంది. నాకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదు. పని మాత్రమే కావాలి. ఉన్నత స్థాయి అధికారి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలి" అని అన్నారు. గత ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసి, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నీరుగార్చి, రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. పనులు చేసినట్టు రికార్డులు సృష్టించారు గానీ, ఒక్క ఇంటికి కూడా నీరు ఇచ్చిన దాఖలాలు లేవు" అని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ, వ్యవస్థలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దేందుకు సంస్కరణలు అమలు చేస్తున్నామని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 10 వేల ప్రమోషన్లను ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా పూర్తి చేసి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని పవన్ గుర్తుచేశారు. ఉమ్మడి కడప జిల్లాలో ఓ ఎంపీడీవోపై దాడి జరిగితే స్వయంగా వెళ్లి భరోసా ఇచ్చామని, ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నామని, కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నామని, తమ కష్టానికి సార్థకత చేకూరేలా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్, విశాఖపట్నం కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, వివిధ శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... 14న బడ్జెట్!

-మొదటిపేజీ తరువాయి

12న ఈ తీర్మానంపై చర్చ ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 13న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ చర్చకు సమాధానం ఇస్తారు. ఈ సమావేశాల్లో అత్యంత కీలకమైన 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 14న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజున వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పిస్తారు. దాదాపు నాలుగు వారాల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్‌కు శాసనసభ ఆమోదం పొందడం ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశం.

## హిందువుల ప్రాణాలు తీసేందుకే లడ్డూల్లో విష రసాయనాలు..

-మొదటిపేజీ తరువాయి

సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సిట్ నివేదికలో తమకు క్లీన్‌చిట్ వచ్చిందని వైసీపీ నేతలు సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. వాస్తవానికి, 2019 నుంచి 2024 మధ్య కాలంలో టీటీడీకి సరఫరా అయిన సుమారు 60 లక్షల కిలోల నెయ్యి కల్తీ అని సిట్ చార్జిషీట్‌లో స్పష్టంగా పేర్కొందని తెలిపారు. ఈ రూ.250 కోట్ల విలువైన కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్ల లడ్డూలను తయారు చేసి భక్తులకు పంపిణీ చేశారని, కోట్ల మంది హిందువుల మనోభావాలను దారుణంగా దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌కు చెందిన బోలే బాబా ఆర్గానిక్ డెయిరీ అనే సంస్థకు కనీస పాల సేకరణ సామర్థ్యం లేకపోయినా, కేవలం ఒకరిద్దరికి లబ్ధి చేకూర్చేందుకే నిబంధనలు మార్చి కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు. "చుక్క పాలు లేకుండా లక్షల కిలోల నెయ్యి ఎలా వస్తుంది? పామాయిల్, ప్రాణాంతక రసాయనాలు, జంతు కొవ్వు (టాలో) కలిపి సింథటిక్ నెయ్యి తయారు చేసి శ్రీవారి ప్రసాదంలో వాడారు. ఎన్‌డీడీబీ (చీఐఐదీ) నివేదికతో పాటు సిట్ రిపోర్ట్‌లోనూ నెయ్యిలో జంతు కొవ్వు ఉన్నట్లు స్పష్టంగా ఉంది. ఇది హిందువులపై జరిగిన దాడి కాదా?" అని బీఆర్ నాయుడు ప్రశ్నించారు. ఈ కుట్ర వెనుక వైసీపీ పెద్దల హస్తం ఉందని, అన్యమతస్థులు తిరుమల ప్రతిష్ఠను దిగజార్చేందుకు ప్రయత్నించగా, గత పాలకులు వారికి సహకరించారని ఆరోపించారు. ఈ కేసులో గత టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు తమ బ్యాంకు ఖాతాల వివరాలు సీబీఐకి ఇవ్వడానికి నిరాకరించారని, కానీ ఆయన పీఏ చిన్నప్ప ఖాతాలోకి కోట్ల రూపాయలు

# పరిశ్రమలను ప్రోత్సహించండి

- పరిశ్రమలకు అన్ని రకాల అనుమతులు సింగిల్ డెస్క్ విధానంలో ఎప్పటికప్పుడు ఆలస్యం లేకుండా మంజూరు చేయాలి
- పీఎంఈజిపి, ఉద్యమ్ తదితర పథకాల లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి
- ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ ..






**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 30 :** అనంతపురంజిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహానికి ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు అనుమతుల మంజూరుకు సత్వర చర్యలు తీసుకోవాలని, పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి. విష్ణు చరణ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 66వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ ) సమావేశాన్ని ఇంచార్జి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని, లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. 2025 నవంబర్ లో జరిగిన భాగస్వామ్య సదస్సులోని ఇందన, పర్యాటక, ఆహార సంభందిత విభాగాలలో జిల్లాలో ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్న భారీ పరిశ్రమల మీద మరియు వివిధ నిర్మాణ దశలలో వున్న భారీ పరిశ్రమల మీద సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ పరిశ్రమలు త్వరితగతిన ఉత్పత్తిని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. ఎఎస్ఎంఈ పార్కుల పనులలో పురోగతి ఉండాలని సూచించారు. జిల్లాలో పెద్ద, మెగా ప్రాజెక్టులైన సోలార్, విండ్ తదితర ప్రాజెక్టులకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక అందజేయాలని, ప్రాధాన్యత ప్రకారం భూ సేకరణ, భూ బదలాయింపు చేపట్టాలన్నారు. ఏపిఐఐసి పారిశ్రామికవాడలలో ఇంకా ఉత్పత్తి ప్రారంభించని యూనిట్లను వెంటనే ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జెడ్ఎం ఏపిఐఐసిని ఆదేశించారు. ఈఓడిబి కింద వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం ఈనెల 1,217 దరఖాస్తులు అందగా, సింగల్ డెస్క్ విధానం ద్వారా 1,185 పరిశ్రమల కు అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. పెండింగ్ లో వున్న కాలుష్య నియంత్రణ మండలిలోని 22 దరఖాస్తులను మరియు తూనికలు, కొలతల శాఖలో వున్న 7 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా అర్హులైన వారి నుండి నాణ్యతగల పథకాలను ఎంపికచేయాలని పరిశ్రమల అధికారిని ఆదేశించారు. విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, ఏపీఐఏసి జెడ్ఎం నాగకుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, లేబర్ డిసి లక్ష్మీ నరసయ్య, కమర్షియల్ ట్యాక్స్ ఏసిటీవో కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవి, డిపిఓ నాగరాజు నాయుడు, ఎంవిఐ మనోహర్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ అన్సారి హుస్సేన్, ఫ్యాక్టరీస్ చీఫ్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఏపీపీసీబీ ఈఈ శశికళ, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ ఎల్డిఎం హేమలత, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ లింగమయ్య, మైన్స్ డిడి ఆదినారాయణ, ప్యాప్సీ ప్రతినిధి రంగారెడ్డి, ఫ్యాఫ్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి సి.వెంకటేశులు, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డిఆర్డిఏ పిడి శైలజ, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, మెప్మా పీడీ విశ్వజ్యోతి, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ నాయక్, అహుడ ప్లానింగ్ అధికారి ఇషాక్, డిఎస్డివో ప్రతాపరెడ్డి, నెడ్ క్యాప్ ప్రతినిధి కిషోర్ కుమార్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతలోనిహాస్టల్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి

- : రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత






**అంకుశం న్యూస్ఐఅనంతపురం, జనవరి 30 :** అనంతపురం జిల్లాలోనిహాస్టళ్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం జిల్లా గుత్తి పట్టణ కేంద్రంలోని హోటల్ అన్నపూర్ణలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కుష్బూ కొఠారి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, హ్యాండ్లూమ్స్ ఏడి వరప్రసాద్, హ్యాండ్లూమ్స్ అభివృద్ధి అధికారి బసవరాజు, తదితరులతో మంత్రి సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ జిల్లాలోని బీసీ హాస్టళ్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన భోజన మెనూ ప్రకారం నాణ్యమైన, శుభ్రమైన భోజనం తప్పనిసరిగా అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు, వార్డెన్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వసతి ఏర్పాట్లు, భోజన నాణ్యతపై తరచూ తనిఖీలు నిర్వహించి, ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.లిజిల్లాలో దోబీ ఘాట్ నిర్మాణం, బీసీ భవన్, కాపు భవనాల అభివృద్ధి అంశాలపై బీసీ కార్పొరేషన్ ఈడీ రామసుబ్బారెడ్డితో మంత్రి సవిత చర్చించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రారంభమైన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పామిడి పట్టణంలోని టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి అంశంపై హ్యాండ్లూమ్స్ ఏడీతో చర్చించి, చేనేత రంగ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయలో నవ దశక వార్షిక బ్రహ్మోత్సవాలు



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 30:** పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ వేడుకలు ఫిబ్రవరి 2వ తేదీ వరకు నవదశ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ, శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జాన బోధ సభా ట్రస్ట్ కమిటీ సభ్యులు దత్తశివ, మేటికల కుళ్లాయప్ప బిల్లేనాగప్ప ,సాగసురేష్, శంకర సంజీవులు, రంగా ,శీనా, గుద్దిటి రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటి రోజున ఆలయంలో సాయంత్రం భగవత్ ప్రార్ధన విశ్వకేశన ఆరాధన రక్షాబంధనం యాగశాల ప్రవేశం అఖండ దీపారాధన నాటి కార్యక్రమాలను అర్చకులు సుదర్శన చార్యులు, నాగ నరసింహ వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి మూలవిరాట్ విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు భక్తాదుల ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు, దాతలు, ఆలయ అభివృద్ధి కమిటీ, ఎస్ డి హెచ్ ఎస్ వాలంటీర్లు, మహిళా మండలి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నల్లమిల్లిని, యువ నాయకుడు మనోజ్ లను సత్కరించిన ఆలయ కమిటి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 30:** అనపర్తి మండలం రామవరం లో పెదపూడి మండలం గొల్లల మామిడాడ శ్రీ ఉష పద్మిని ఛాయా సౌజ్ఞ సమేత శ్రీ సూర్యనారాయణస్వామి వారి రథసప్తమి,భీష్మ ఏకాదశి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవములు విజయవంతంగా జరగడానికి సహకరించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మరియు యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి కు ధన్యవాదములు తెలుపుతూ సత్కరించిన గొల్లల మామిడాడ శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గొల్లల మామిడాడ గ్రామస్థులు, కూటమి నాయకులు.

# విభజన హామీల అమలుకు బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలి!

- వెనుకబడిన ప్రాంతాల రాష్ట్ర



**అంకుశం న్యూస్అనంతపురం జనవరి 30:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరములు గడుస్తున్నా ఇంతవరకు ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం చర్యలు శూన్యం.అందుకే ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ఫిబ్రవరి ఒకటో తేదీ ప్రవేశపెడుతున్న కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి.రమణ డిమాండ్ చేశారుఉపాధి హామీ చట్టం-2005 ను యధాతతంగా అమలుపరచాలని, హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించి యుద్ధ ప్రాతిపదికపై పూర్తిచేసి నికరజలాలు కేటాయించాలని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక డిమాండ్ చేస్తున్నది. అదేవిధంగా 2014 విభజన చట్టంలో పొందుపరిచిన 14 లక్షల కోట్ల విలువ కలిగిన అంశాలను పొందుపరచడం జరిగిందని,అందులో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ,పోలవరం ప్రాజెక్టును కేంద్రంగా నిర్మించడం,అమరావతి రాజధాని నిర్మాణానికి ఆర్థిక విసులపాటు,గెజిట్ నోటిఫికేషన్, సెక్షన్ 95 ప్రకారం విద్యాసంస్థలలో ఉమ్మడి ప్రదేశాల ద్వారా జరిగిన నష్టాన్ని పూడ్చడం,రెండు రాష్ట్రాల మధ్య ఆస్తులను 52:48 రేషియోలో పంచాలని, షెడ్యూల్ 13 ప్రకారం జాతీయ విద్యా సంస్థలను ఏర్పాటు కోసం 11 వేల కోట్లు కేటాయించగి అందులో కేవలం ఎనిమిది మాత్రమే స్థాపించి, మూడు వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, మిగిలిన వాటిని వెంటనే పూర్తి చేయాలని, పరిశ్రమలు మౌలిక వసతుల హబ్, ప్రత్యేక ప్యాకేజీ, దుగరాజుపట్నం పోర్ట్, కడప స్టీల్ ప్లాంట్,పెట్రో కారిడార్, ఇండస్ట్రియల్ కార్డార్స్, రైల్వే జోన్,రాపిడ్ రైల్ అండ్ రోడ్ కనెక్టివిటీ, అమరావతి,హైదరాబాదు, మధ్యలో మెట్రో రైల్, విశాఖపట్నం,విజయవాడ, గుంటూరు, తెనాలి,రీజన్. బెంగళూరు,కడప,అమరావతి రైల్వే లైను ఎక్స్టెన్షన్, ఎయిమ్స్ మంగళగిరిలో ఏర్పాటు చేసిన కారణంగా అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఎయిమ్స్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి పూనుకోవాలి.

విలేకరుల సమావేశంలోకేవీ రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక. జి.నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు.ఏ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి.సాకే హరి జిల్లా ఉపాధ్యక్షులు.బాబు జిల్లా కార్యదర్శి.

## జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్బంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 30:** అనపర్తి నియోజకవర్గం అనపర్తి గాంధీ బొమ్మ సెంటర్ లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులర్పించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి,అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు.

## అనంతలో సంపత్ కుమార్ కు ఘన స్వాగతం



**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 30 :** అనంతపురంలో జరిగే రాయలసీమ మున్సిపల్ అధికారుల సమావేశంలో పాల్గొనేందుకు అనంతపురం నగరానికి విచ్చేసినఅనంతపురం పట్టణంలోని మాసినేని హోటల్ నందు రాష్ట్ర మున్సిపల్ పరిపాలన కమిషనర్ మరియు డైరెక్టర్ సంపత్ కుమార్ పూల మొక్క అందించి సాదర స్వాగతం పలికిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సి. విష్ణు చరణ్ అనంతరం జిల్లాకు సంబంధించిన పలు విషయాలు చర్చించారు

## జాతిపిత మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళులు అర్పించిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జనవరి 30 అంకుశం న్యూస్:** సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి శుక్రవారం సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమ నాయకుడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 30వ తేదీన అమరవీరుల దినోత్సవంగా దేశం నిర్వహిస్తుందని, శాంతి సత్యాగ్రహాల మార్గంలో గాంధీజీ బ్రిటిష్ వారిని ఎదిరించి ప్రజలను సంఘటితం చేసి స్వరాజ్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారని, జాతిపిత గాంధీజీ అహింస సిద్ధాంతం దేశానికి స్వాతంత్రం తీసుకురావడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎందరో పోరాట యోధులకు స్ఫూర్తిదాయకమైందని పేర్కొన్నారు. దారపనేని రాజేంద్రప్రసాద్ జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## అనాధ ఆశ్రమం లో 'రూపా' కుటుంబ సభ్యుల అన్నదానం!



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 30:** ధర్మవరం ప్రముఖ చేనేత వర్గీయులు రూపా కుటుంబ సభ్యులు తమ తల్లి తండ్రులు శ్రీ మతి రూపా రాజమ్మ, రూపా రత్నమయ్య జ్ఞాపకార్థం ఆయన పెద్ద కుమారుడు రూపా ప్రకాష్, శ్రీ మతి నాగమణి, దంపతులు,రూపా సుధాకర్, శ్రీ మతి నాగరత్నమ్మ,శుక్రవారం ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో పి సి ఎమ్ ఆర్ అధినేత రూపా రాజా, శ్రీ మతి గీతాంజలి,కుటుంబ సభ్యులు రూప మహేష్ కుమార్, శ్రీ మతి కార్తీక, రూప అనిల్ కుమార్, కుశ్విత షాన్వి, విరంచిత, మేఘా నందిని తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన టీడీపీ నాయకులు సందా రాఘవ



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 30:** ఆర్డిటి ధర్మవరం గ్రౌండ్ నుండి అండర్-12 మండల్ క్రీడాకారులతో టిడిపి నాయకుడు సంధా రాఘవ సమావేశమయ్యారు. ఆర్డీటీ ధర్మవరం గ్రౌండ్కు చెందిన అండర్-12 ధర్మవరం మండల జట్టు క్రీడాకారులు టీడీపీ నేత సంధా రాఘవ ని కలిశారు. సంధా రాఘవ ధర్మవరం బ-12 మండల క్రీడాకారులను అభినందించారు.యువ ప్రతిభకు తన మద్దతు ఇస్తానని రాఘవ హామీ ఇచ్చారు. రాఘవ క్రీడాకారులు మరియు తల్లిదండ్రులతో మాట్లాడారు క్రీడలలో తమ పిల్లలకు మద్దతు ఇచ్చినందుకు తల్లిదండ్రులను అభినందించారు మరియు =ఖ స్పోర్ట్స్ సెంటర్ నుండి పిల్లలకు కలర్ జెర్సీలు మరియు క్రికెట్ కిట్లను ఇస్తానని హామీ ఇచ్చింది.

## కాకినాడ పర్యటనలో మంత్రి లోకేష్ తో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సుభాష్





**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జనవరి 30:** పేదలకు వైద్య సేవలు అందించేందుకు గాను కాకినాడలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు కాకినాడ వలసపాకల సెంటర్లో నిర్మించిన ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ తో కలిసి పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. ఈ సందర్భంగా ఇరువురు ఆత్మీయంగా చిరునవ్వులతో కరచాలనం చేసి పలకరించుకున్నారు. అనంతరం పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (ఫెర్టిలైజర్స్ ) యాజమాన్యం, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అనంతపురంలో రోడ్డు భద్రతపై వినూత్న అవగాహన









- క్లాక్‌టవర్ సెంటర్‌లో ఫ్లాష్ మాబ్‌తో ప్రజల్లో చైతన్యం
- నృత్య రూపంలో సులభంగా అర్థమయ్యేలా ఫ్లాష్ మాబ్
- జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగడానికి వీల్లేదు
- జిల్లా ఎస్పీ పి.జగదీష్ నేతృత్వంలో రోడ్డు భద్రతపై సందేశం ప్రజల గుండెల్లోకి చేరేలా ఈ కార్యక్రమం నిర్వహణ

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జనవరి 30:** అనంతపురం జిల్లాలో ఒక్క రోడ్డు ప్రమాదం కూడా జరగడానికి వీల్లేదని అందుకోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జనంలో చైతన్యం తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని అందుకోసం వివిధ రూపాల్లో ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నామని ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకారం అందించాలని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ కోరారు అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు నివారణకై వినూత్న రీతిలో జిల్లా ఎస్పీపి జగదీష్ నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం అనంతపురం నగరంలోని టవక్లాక్ వద్ద కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు సేఫ్టీ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు లిజిల్లా ఎస్పీ పి. జగదీష్ నేతృత్వంలో అనంతపురం క్లాక్ టవర్ సెంటర్ వద్ద ఆకట్టుకునే విధంగా ఫ్లాష్‌మాబ్ అవగాహన కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని ప్రజలకు పాట మరియు నృత్య రూపంలో సులభంగా అర్థమయ్యేలా వివరించారు.

రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టాలనే లక్ష్యంతో రూపొందించిన "ఓ అక్క జాగ్రత్తడ ఓ అన్న జాగ్రత్త" అనే ప్రత్యేక గీతానికి, డిస్కవర్ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో చైతన్య స్కూలు విద్యార్థినులు ఉత్సాహభరితమైన డ్యాన్స్ ప్రదర్శన ఇచ్చి ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నారు. ఫ్లాష్‌మాబ్ ను వీక్షించిన ప్రజలు ఆసక్తిగా నిలబడి కార్యక్రమాన్ని తిలకించగా, రోడ్డు భద్రతపై సందేశం నేరుగా ప్రజల గుండెల్లోకి చేరేలా ఈ కార్యక్రమం కొనసాగింది. హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడపొద్దు, అతివేగం నివారణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు వంటి అంశాలు పాట రూపంలో ప్రజల్లో అవగాహన కలిగించాయి. ఇంటి నుండీ బయటికి ద్విచక్ర వాహనంపై వెళ్లే సమయంలో ఆ ఇల్లాలు హెల్మెట్ ధరించమని బ్రతిమిలాడినా పెడచెవిన పెట్టి హెల్మెట్ ధరించకుండా వెళ్లిన కొద్ది సమయంలోనే రోడ్డు ప్రమాదంలో ఆ ఇంటి యజమాని మృత్యువాత పడటం... మరో ఇద్దరి చావుకు కారణమైనట్లు పాటలో ప్రదర్శించిన తీరు అక్కడున్న వారిని ఆలోచింపజేసింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. జగదీష్ మాట్లాడుతూలి ..."రోడ్డు ప్రమాదాలు ఒక్క క్షణంలో ఒక కుటుంబాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయి. ప్రాణాలు పోయిన తర్వాత పశ్చాత్తాపం పనికిరాదు. ప్రమాదం జరగకముందే జాగ్రత్త అవసరం" అని అన్నారు. ప్రతిరోజూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనల నిర్లక్ష్యం వంటివే ప్రధాన కారణాలని తెలిపారు.

**"ఓ అక్క... ఓ అన్న జాగ్రత్త " పాటగానే కాకుండా జీవన సూత్రంగా అలవర్చుకోండిలి**

"రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. తల్లి, తండ్రి, అన్న, అక్క ప్రతి ఒక్కరి బాధ్యత. 'ఓ అక్క జాగ్రత్తడ ఓ అన్న జాగ్రత్త' అనే ఈ సందేశం పాటగా కాకుండా జీవన సూత్రంగా అలవర్చుకోవాలి" అని ఎస్పీ జగదీష్ పిలుపునిచ్చారు. చివరగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడే విధంగా బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని జిల్లా ఎస్పీ జగదీష్ కోరారు. ఇదివరకే జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన ఫోర్ వీలర్ ను క్లాక్ టవర్ సెంటర్ లో ఈసందర్భంగా ప్రదర్శనలో ఉంచి చిన్న నిర్లక్ష్యం ఎంత పెద్ద ఉపద్రవాన్ని సృష్టించి ఇటు ప్రాణ నష్టం... అటు ఆర్థిక నష్టం కలిగి యాక్సిడెంట్స్ తో కుటుంబాలు ఎలా చిన్నాభిన్నమవుతాయో జిల్లా ఎస్పీ జగదీష్ ప్రజలకు వివరించారు. ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి అశ్విని మణిదీప్, అనంతపురం డీఎస్పీ వి. శ్రీనివాసరావు, అనిల్ డిస్కవర్ అనంతపురం, సి.ఐ లు వెంకటేష్ నాయక్, జాకీర్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , ఎస్సైలు రుష్యేంద్రబాబు, లక్ష్మణరావు, రాంనగర్ చైతన్య పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ దుష్ప్రచారాలను, తిప్పికొట్టండి

- పార్టీ నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- వెంకటాపురంలో పార్టీ నేతల సమావేశం, ప్రజా దర్బార్
- ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సునీత
- ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించద్దన్న ఎమ్మెల్యే సునీత



**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 30:** గత కొన్ని రోజులుగా వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని, కుట్రలను బలంగా తిప్పికొట్టాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఆమెకు అర్జీలు ఇచ్చారు. ప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడి వారి సమస్యలను విన్నారు. కొన్ని సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఫోన్ లో ఆదేశించారు. కొత్త పించన్లు, ఇళ్ల స్థలాల వంటి వాటిని త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్యలు, నూతన పాసు పుస్తకాలు వంటి వాటి పై అర్జీలు రాగా.. సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కూడా సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. శనివారం రోజు జరగనున్న ఫించన్ల పంపిణీలో గ్రామ స్థాయి నాయకుడి దగ్గర నుంచి మండల నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ఇటీవల తిరుమల లడ్డూ కల్తీతో పాటు పలు అంశాల్లో ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు పై వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కోట్లాది మంది హిందువులు పవిత్రంగా భావించే.. తిరుమల లడ్డూ తయారీలో 60లక్షల లీటర్ల నెయ్యిని కల్తీ చేశారని.. దీనిపై సిట్ బృందం సుప్రీం కోర్టుకు నివేదిక ఇచ్చిందన్నారు. ఈ విషయాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని వైసీపీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. వీటితో పాటు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు...




## తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎంపీ కేశినేని శివనాథ్

**అంకుశం న్యూస్ తిరుమల జనవరి 30:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని శుక్రవారం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కుటుంబ సమేతంగా సతీమణి కేశినేని జానకీ లక్ష్మీ, కుమారుడు కేశినేని వెంకట్, కుమార్తె కేశినేని స్నిగ్ధ లతో పాటు టిడిపి నాయకులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. తిరుమల చేరుకున్న ఎంపీ కేశినేని శివనాథ్ కు దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, భక్తిశ్రద్ధలతో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, శ్రేయస్సు, సుఖ సంతోషాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రతి కుటుంబం ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ,రైతులు, యువత,



మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కూడా ఆయన ఆకాంక్షించారు. దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి కొంతసేపు గడిపిన ఎంపీ కేశినేని శివనాథ్, తిరుమల శ్రీవారి దర్శనం తనకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని



తెలిపారు.ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, తెలుగుదేశం పార్టీ గంపల గూడెం మండలం అధ్యక్షుడు మానికొండ రామకృష్ణ ( ఆర్.కె) లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమలోపన్నుల వసూలు సక్రమంగా చేపట్టాలి

- : కమిషనర్లు పనితీరు మెరుగు పరుచుకోవాలి
- : మున్సిపాలిటీలలో అభివృద్ధిపై మేధోమధనం జరగాలి
- : అనంతపురంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రాంతీయ సమీక్షా సమావేశం
- : వర్చువల్ విధానంలో పాల్గొన్న రాష్ట్ర మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్..
- : సమావేశంలో పాల్గొన్న కమిషనర్ & డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి&డిఎంఏ) సంపత్ కుమార్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ (ఈ.ఎన్.సి) ప్రభాకర్ రావు, తదితరులు..




**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 30 :** అనంతపురం నగరంలోని జెఎన్టీయు రోడ్డులో ఉన్న ఆర్యభట్ట ఆడిటోరియం (డా.ఏపిజె.అబ్దుల్ కలాం న్యూ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్)లో శుక్రవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్ హాజరుకాగా, సమావేశంలో కమిషనర్ & డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి&డిఎంఏ) సంపత్ కుమార్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ (ఈ.ఎన్.సి) ప్రభాకర్ రావు, ఎంఎస్ఎంఈటిబి జెడి అనురాధ, ఆర్డీఎంఏ రవీంద్రబాబు, అన్నాక్యాంటీన్ సిఈఓ వంశీధర్, ఏపి టిడ్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు.లిఅనంతరం సిడిఎంఏ వెబ్సైట్ ను మంత్రి వర్చువల్ గా ప్రారంభించారు.



- వర్చువల్ విధానం ద్వారా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కమిషనర్లు వారి పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవడానికి మరింత మెరుగ్గా పనిచేయాలన్నారు. మనం అందరూ టీం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లాగా బాగా పని చేయాలని, నిధుల ఖర్చులో జవాబుదారీతనం ఉండాలన్నారు. సమావేశంలో కమిషనర్ & డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రీజియన్లలో ప్రాంతీయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, మొదటిగా అనంతపురం రీజియన్‌లో ప్రాంతీయ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్), ద్రవ వ్యర్థాల నిర్వహణ (లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్), టిడ్కో హౌసింగ్, టౌన్ ప్లానింగ్,ఆస్తి పన్ను సంబంధిత అంశాలు, స్వచ్ఛ సర్వేక్షన్, స్వచ్ఛ భారత్ మిషన్, అమృత్ పథకం, అన్న క్యాంటీన్లు, తదితర అంశాలపై పూర్తి స్థాయిలో చర్చ నిర్వహించామన్నారు. మున్సిపాలిటీలలో అభివృద్ధిపై మేధోమధనం జరగాలన్నారు. కమిషనర్లు వారి లోపాలను గుర్తించాలని, వాటిని సరి చేసుకుని, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు వేగంగా చేపట్టి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యాక్టివిటీలో అన్నింటిలో వెనుకబడి ఉన్నామని, పనితీరు బాగుండాలంటే రాయలసీమకు సంబంధించిన మొత్తం జోన్ 42 యు.ఎల్.బిలలో 25 బాగా పనిచేయలేదని, పనితీరు మెరుగుపరచుకోవాలన్నారు. ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ లో మీ పనితీరును మళ్లీ పరిశీలన చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ విషయంలో సీఎం చాలా సీరియస్ గా ఉన్నారని, ప్లాస్టిక్ ను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, దీనిపై అవగాహన కల్పించాలన్నారు. అభివృద్ధి పనులు, కార్యక్రమాల్లో పురోగతి చూపించకపోవడం తగదని, లోపాలను సరిదిద్దుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ లు ఏఏ విభాగంలో వెనకబడి ఉన్నామో చూసుకుని వాటిని మెరుగు పరచాలన్నారు. పోటీతత్వాన్ని పెంచుకుని మున్సిపాలిటీలను అభివృద్ధి చేయాలని, సమస్యలను అధిగమించాలన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణకు సంబంధించి చివరి 10 మున్సిపాలిటీలు పురోగతి మరింత మెరుగు పడాలన్నారు. ఆయా మున్సిపాలిటీలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి స్థాయిలో నెరవేరేలా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ (ఈ.ఎన్.సి) ప్రభాకర్ రావు, ఎంఎస్ఎంఈటిబి జెడి అనురాధ, ఆర్డీఎంఏ రవీంద్రబాబుఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, రాయలసీమ రీజియన్ మున్సిపల్ కమిషనర్లు, ఆయా విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ను రద్దు చేయాలి?

- భక్తుల మనోభావాలతో ఆడుకుంటుంది
- రాజకీయ పార్టీ నాయకులతో సంబంధం లేకుండా టిటిడిబోర్డు ఏర్పాటు చేయాలి
- డా. పోతుల నాగరాజు

**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 30:** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ ను వెంటనే రద్దుచేసి రాజకీయ నాయకులు లేకుండా నిజాయితీ గల అధికారులతో టీటీడీ బోర్డును ఏర్పాటు చేయాలని భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రస్తుత పాలకవర్గం వ్యవహరిస్తుందని వెంటనే రద్దు చేయాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు డిమాండ్ చేశారు ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాస్తూ వెంటనే చర్యలు తీసుకొని టీటీడీ బోర్డును రద్దు చేయాలని కోరారు ఈ సందర్భంగా డాక్టర్ పోతుల నాగరాజు మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా ఋణ పరిధిలో జరిగిన కల్తీ నెయ్యి, పరాకామణి నిధులు, కొండ మీద భూముల కేటాయింపు, బ్రేక్ దర్శనం టికెట్, సేవల టికెట్ లలో అవినీతి, ఇలా ప్రతి అంశం లో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు గురించి ఒకరి మీద ఒకరు చేసుకొంటూ టిటిడి పవిత్రత ను దెబ్బ తెస్తున్నారు. అనిఆవేదన వ్యక్తం చేశారు



రాష్ట్ర రాజకీయ పార్టీల చేతిలో ఋణ పవిత్రత దెబ్బ తింటావుంది. భక్తుల మనోభావాలను పూర్తిగా దెబ్బ తీసే విధంగా గత కొన్ని నెలలుగా ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకొంటూ టిటిడి లో ఎప్పుడు చూడని, వినని మాటలు దృశ్యాలు ప్రపంచ వ్యాప్తంగా భక్తుల మనోభావాలను దెబ్బ తీసే విదంగా రాజకీయ పార్టీ ల ముసుగులో జరుగుతుంది. ఇలా ఎంతో చరిత్ర కలిగిన తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో ఇలా ప్రభుత్వం చేయడం ఎంత వరకు సమంజసం. ఇలా జరిగితే ప్రజల నమ్మకం, భక్తి, ప్రేమ గౌరవం అన్ని కూడా కోల్పోయి నప్పుడు తిరుగి ఆ పరిస్థితిని మెరుగు పరిచేది ఎవరు? అందుకే ఋణ పాలక మండలిలో క్రిమినల్ కేసులు, ఆర్థిక నేరాలు, చేసిన వారు ఉంటే ఎలా ఋణ పవిత్రతను కాపాడు తారు. కావున రాజకీయ నాయకులతో ఏర్పాటు అయిన బోర్డ్ ని వెంటనే రద్దు చేసి, దేశంలో నిజాయితీ కలిగిన ఐఏఎస్అధికారులను, హైకోర్టు, సుప్రీం కోర్ట్ న్యాయ మూర్తుల తో టీటీడీ పాలక మండలి ఏర్పాటు చేసి గత 15 సంవత్సరాలనుండి ఋణ లో జరిగిన అక్రమాల పైన ఉన్నత స్థాయి విచారణ జరిపించి తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించే విదంగా చర్యలు చేపట్టా లని సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి గారికి రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 10 వార్డులో ధర్మవరం వైసిపి సమావేశం!

**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 30:** ధర్మవరం పట్టణంలోని 10వ వార్డులో శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు అధ్యక్షతన చాంద్ బాషా, అమీర్ బాషా, జిలాన్ బాషా, సాదిక్ ఆధ్వర్యంలో వైయస్సార్సీపి పార్టీ సంస్థాగత నిర్మాణంలో బాగంగా పార్టీ కోర్ కమిటీతో పాటు వివిధ అనుబంధ విభాగాలలో నియామకం చేశారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సూచనల మేరకు వైసిపి కమిటీని ఏర్పాటు చేశామన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మనం అందరం ఇప్పటి నుంచే కష్టపడి ప్రజల్లో తిరుగుతూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా మీరు అందరూ కలిసి పనిచేయాలన్నారు. వైసిపి పార్టీ కోసం కష్టపడే



కార్యకర్తకే మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలు, సాధారణ ఏ ఎన్నికల్లో నైనా వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం అని వారికి పిలుపునిచ్చారు. పార్టీ నిర్మాణం పై అందరూ చాలా క్రియాశీలకంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు, చాంద్ బాషా, అమీర్ బాషా, జిలాన్ బాషా, సాదిక్, ఖాదర్ వలి, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.